## సంఘములో స్త్రీ మాట్లాడుట అవమానమా?

**Key Term**
**Corinthian Slogans**
**Spirituals — Ascetics**

ఎంతమాత్రం కాదు! సంఘములో తన కుమార్తెలు మాట్లాడుట దేవుడు అవమానకరముగా ఎంచడు. ఇట్టి బోధ ఆయన హృదయాన్ని గాయపరుస్తుంది. అసలు ఈ ఆలోచన ఎక్కడి నుండి వచ్చింది? సంఘస్థాపకుడైన పౌలు కొరింథీయులకు తన కాపరి పత్రికను వ్రాస్తు స్పర్శలేని సంఘాన్ని సరిచేస్తున్నాడు. 1కొరింథీ. 14:34-40 వచనాలను లోతుగా ఆలోచిద్దాము:

"స్త్రీలు సంఘములలో మౌనముగా వుండవలెను, వారు లోబడియుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవు లేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు ఏమైనను నేర్చుకొనగోరినయెడల, ఇంట తమ తమ భర్తల నడుగవలెను. సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము. దేవుని వాక్యము మీయొద్దనుండియే బయలువెళ్లెనా? మీయొద్దకు మాత్రమే వచ్చెనా? ఎవడైనను తాను ప్రవక్తయైనను అత్మసంబంధియైనను తలంచుకొనిన యెడల నేను మీకు వ్రాయుచున్నవి ప్రభువుయొక్క ఆజ్ఞలని అతడు దృఢముగా తెలిసికొనవలెను. ఎవడైనను తెలియనివాడైతే తెలియని వాడుగానే యుండనిమ్ము"

## పౌలు కొరింథీలోని నినాదాలను పలుమార్లు ప్రస్థావించి వాటిని సరిచేస్తూ వచ్చాడు




**కొరింథీలో  రెండు వ్యతిరేక గుంపులు - ఆధ్యాత్మికులు  మరియు సన్యాసులు**

కొరింథీ సంఘమందు రెండు బలమైన దృక్పధాలుగల గుంపులుండినవి. పౌలు పలుమార్లు ఈ రెండు గుంపులను సరిచేస్తు వచ్చాడు. ఆధ్యాత్మికులు సమస్తాన్ని అనగా- విగ్రహాలకు బలియిచ్చినవాటిని తినుట, అపరిమితమైన లైంగిక అభ్యాసాలు, అతి తిండిబోతుతనము, స్వేచ్ఛగా భాషలు మాట్లాడుట, ఇష్టమొచ్చినట్లు నమ్రతలేని లేక  ఆచారపరమైన వస్త్రాలను ధరించుట వంటివి అనుభవింపగోరారు. మరోప్రక్క, సన్యాసవర్గానికి చెందినవారు. వీరు ఏదైతే స్వేచ్ఛగా వున్నదో అనగా బలిఅర్పణను తినుట, లైంగిక సంబంధాలను కలిగివుండుట, వివాహము చేసికొనుట, భాషలుమాట్లాడుట, ప్రవచించుట,


స్త్రీలు ప్రసంగించుట, వంటి వాటిని నియంత్రించే ప్రయత్నాలు చేసేవారు. (1కొరింథీ. 14లోని ఖైయసమ్ సంబందించిన ఒన్ పేజర్‌ను చూడండి).

## ఎవరు ఏం చెప్పారు?

పౌలు తాను కొరింథీయులకు వ్రాసిన రెండు పత్రికలలో కూడా వారు చెప్పిన ఉదహరణలను తీసికొని వాటిని పరిష్కరించాడు. ఉదహరణకి కొరంథీయులనేవారు - "నేను పౌలువాడను" 'నేను కెఫావా డను" లేక "కడుపు భోజనము నిమిత్తమే" "అన్నియు చేయదగినవే" "పురుషుడు స్త్రీని ముట్ట కూడదు" వంటివి. గ్రీకులో విరామచిహ్నాలు లేవు. కాబట్టి పాఠకులు ఎక్కడా పొరపాటు పడకుండా, భక్తిహీనులైన కొరింథీయలు ఉదహరణలను పౌలు సందర్భాన్ని బట్టి ఏ విధంగా దిద్దుబాటు మాటలతో జవాబిచ్చాడో అనేది అర్ధము చేసకోవాలి.

"సంఘములో స్త్రీ మాట్లాడుట అవమానము" అనేది దేవుని ఉద్దేశముకాదు గనుక దీని విసయమై మనము ధైర్యముగా వుండవచ్చు. ఇది పౌలు ఆదేశము కాదు. ఇది కొరింథీ సన్యాసులకు సంబంధించిన వాదోపవాదం. దీనిని పౌలు సరిచేసాడు.!

## ఇట్లి భయంకరమైన, అసత్యమైన, అవమానకరమైన నియమాన్ని పౌలు ఏ విధంగా సరిచేసాడు?


γὰρ ἐστιν γυναικὶ λαλεῖν ἐν ἐκκλησίᾳ.
¹for ³it is for a woman to speak in a church.
36 ἢ ἀφ' ὑμῶν ὁ λόγος τοῦ θεοῦ ἐξῆλθεν,
Or from you ³the ³word – ⁴of God ¹went forth,
ἢ εἰς ὑμᾶς μόνους κατήντησεν; 37 Εἴ
or to you only did it reach? If

పౌలు ఇక్కడ ఒక గ్రీకు (**η**)చిహ్నాన్ని వాడాడు. ఇది ఒక ప్రశ్నకు జవాబు చెప్పే సమయంలో ప్రతిపక్షంగా ఎందుకు, అవకాశమేలేదు, అది వెర్రిమాట అనే సందర్భాలలో వాడుతారు. ఇది ఒక అక్షరమే గాని పదము కాదు, అయినప్పటికి సంపూర్ణ నిరాకరణను సూచించేదిగా వుంటుంది. "దేవునివాక్యము మీ యొద్ద నుండే బయలువెళ్లెనా? మీయొద్దకు మాత్రమే వచ్చెనా?" అని పౌలు 1కొరింథీ. 14:36 సవాలుచేస్తున్నాడు. ఈ సన్యాసివర్గము వారు 'తాము మొదటివారు కడపటివారు' అని అనుకునే వారు. వారు దేవుళ్లా? స్త్రీ మాట్టాడుట అవమానకరమని స్త్రీలందరిని నిర్భందించుటకు మీరెవరు? అని పౌలు ప్రశ్నిస్తున్నాడు. పౌలు ηఅనే ఈ అక్షరాన్ని రెండుసార్లు వుపయోగించి చట్టపరమైన కొరింథీయులను ఏ విధంగా సరిచేసాడో గమనించండి.

**ముగింపు**

పౌలు జ్ఞానవంతులను చట్టపరమైన కొరింథీయులను ఇద్దరికి కూడా సవాలు విసిరాడు. క్రీస్తు శరీరములో విశ్వాసిగా వున్న ప్రతి స్త్రీ, పౌలు యొక్క సవరణనుబట్టి మాట్లాడుటకును, పాడుటకును, ప్రార్థించుటకును, ప్రవచించుటకును, భాషలు మాట్లాడుటకును అనుమతించబడిరి. అయితే ఇవన్నియు క్రమముగాను ఇతరులకు మర్యాదపూర్వకముగాను వుండవలెను.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?